జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం | 02 | సెప్టెంబర్ | 2025 | పేజీలు: 13




## ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను వెంటనే
# పరిష్కరించాలి

**కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో పాల్గొన్న**

**జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

**కలెక్టరేట్ మహేశ్వరం, సెప్టెంబర్ 01,(ప్రజా జ్యోతి):** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా ..మిగతా 2లో



## ముష్కి చెరువు ఎఫ్టిఎల్ పరిధిలో మట్టిని
# త్వరగా తొలగించాలి

**రెండు వారాల్లో పనులు పూర్తి చేయాలి: హైడ్రా కమిషనర్ రంగనాథ్**

**ముష్కి చెరువు ఎఫ్టీల్లో మట్టి తొలగింపు పనులను పరిశీలించిన హైడ్రా కమీషనర్ రంగనాథ్**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి):** ముష్కి చెరువు ఎఫ్టిఎల్ పరిధిలో మట్టిని త్వరగా తొలగించాలని హైడ్రాక్ కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ముష్కిచెరువు ఎఫ్టిఎల్ పరిధిలో ఉన్న మట్టిని తొలగించే ప్రక్రియనజ సోమవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎఫ్టిఎల్ పరిధిలో ఉన్న మట్టి తొలగింపు పనులు నత్త నడకన కొనసాగుతున్నాయని గుర్తించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరో రెండు వారాలను ఎఫ్టిఎల్లో ప్రాంతంలో ఉన్న మట్టిని పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. తొలగించేందుకు హైడ్రా నుంచి ఒక మిషన్ ని కూడా పంపిస్తామన్నారు. అభివృద్ధి ప్రణాళికలపై సమగ్ర చర్చలు జరిపి అందుకు కావలసిన సహకారం హైడ్రా నుంచి అందిస్తామన్నారు. తత్వ సంస్థతోపాటు స్థానికులకు హామీ ఇచ్చారు. ముష్కి చెరువు పచ్చదనం ప్రకృతి పరిరక్షణతో పాటు చెరువు మంచినీటితో నిండి ఉండేలా ..మిగతా 2లో

# గణనాధుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**శంషాబాద్ మండలం నర్కడ,మైలార్దేవుపల్లి డివిజన్ మార్కండేయ నగర్, గణేష్ నగర్, బంగారు మైసమ్మ ఆలయంలో పూజలు**

**పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శంషాబాద్ మాజీ జెడ్పిటిసి నీరటీ తన్వీరాజ్**

**అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి నీరటీ తన్వీరాజ్**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి):** గణనాధుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కడ, శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మధుర నగర్, ఆర్.బి నగర్, ఇంద్రారెడ్డి కాలనీ..మిగతా 2లో

## ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా
# ఏర్పాట్లు చేయాలి

**వినాయక నిమర్జనం ఏర్పాట్లను పరిశీలించిన**

**మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



**మహేశ్వరం, సెప్టెంబర్ 01,(ప్రజా జ్యోతి):** మహేశ్వరం నియోజకవర్గంలో జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువును మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సందర్శించి వినాయక నిమర్జనం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో

## యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా
# కో ఆర్డినేటర్ల నియామకం

**చేవెళ్ల అసెంబ్లీ కో కోఆర్డినేటర్ గా పూల గుర్ల మహేశ్వర్ రెడ్డి**

**చేవెళ్ల మండల కోఆర్డినేటర్ నగలట వెంకటేష్, కో కోఆర్డినేటర్ గా పైండ్ల ప్రశాంత్ రెడ్డి ఎన్నిక**

**నూతన కోఆర్డినేటర్లను శాలువతో సన్మానించిన ఎమ్మెల్యే యాదయ్య**



**చేవెళ్ల సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లా పరిధిలో అసెంబ్లీ మండల మున్సిపల్ స్థాయి యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు మరియు కో కో ఆర్డినేటర్లను నియమించారు. చేవెళ్ల అసెంబ్లీ కోఆర్డినేటర్గా పూలగుర్ల మహేశ్వర్ రెడ్డి ..మిగతా 2లో

## ముష్కి చెరువు ఎఫ్టిఎల్ పరిధిలో మట్టిని త్వరగా తొలగించాలి



**మొదటి పేజీ తరువాయి...**

తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు హైడ్రా కమీషనర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో హైడ్రా ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఇరిగేషన్ డిఈ రమాదేవి, ఏఈ నరేంద్ర, ముష్కి చెరువు చుట్టుపక్కల అపార్ట్మెంట్ మహిళలు, స్థానిక యువకులు, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ల నియమకం



**మొదటి పేజీ తరువాయి...**

చేవెళ్ల మండల కోఆర్డినేటర్ గా ఆలూరు గ్రామానికి చెందిన నగలట వెంకటేష్, కో కో ఆర్డినేటర్ గా ఇబ్రహీంపల్లి వార్డుకు చెందిన పైండ్ల ప్రశాంత్ రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా సోమవారం చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహిపాల్ యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్గారి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్లను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మల్గారి జనార్దన్ రెడ్డి , చేవెళ్ల మాజీ జెడ్పిటిసి మాలతీ కృష్ణారెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ సమతవెంకట్ రెడ్డి, ముడిమ్యాల్ పిఏసిఎస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మండల్ ప్రెసిడెంట్ వీరేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, పడాల ప్రభాకర్, మాజీ సర్పంచ్ పలుగుట్ట నర్సింలు, ,కుమ్మర పాండు, మిర్జా గూడ మాజీ సర్పంచ్ భీమయ్య, మార్కెట్ డైరెక్టర్ మల్లేష్ , రాఘవేందర్ గౌడ్, జి బూచి రెడ్డి, మైనార్టీ నాయకులు చాన్ పాషా, ఎం రావేందర్ రెడ్డి, ఎం సుధాకర్ రెడ్డి, నరేందర్ గౌడ్ , మల్గరీ లక్ష్మణ్ రెడ్డి, డి ప్రతాప్ రెడ్డి, మల్గారి రామ్ రెడ్డి, తదితరులు పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు.

## ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

ఆమె భారీగా ప్రజలు విచ్చేసే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా తగిన భద్రతా, శానిటేషన్, ట్రాఫిక్ నియంత్రణ, లైటింగ్ మరియు తాగునీటి వంటి అన్ని అవసరమైన సదుపాయాలను సమయానుకూలంగా ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌తో పాటు పోలీస్ విభాగం అధికారులను ఆదేశించారు. త్వరలోనే ఇట్టి చెరువుకు సంబంధించిన సుందరీ కరణ పనులు కూడా త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జల్పల్లి మున్సిపాలిటీ కమిషనర్ వెంకట్ రామ్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంజినీరింగ్ (డి.ఈ) అధికారులు, జల్పల్లి మాజీ సర్పంచ్ సూరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంకర్, అఫ్జల్, యాహియా, నాయకులు సత్తిరెడ్డి, గోపాల్ రెడ్డి, ఏంజాల అర్జున్, సయ్యద్ పటేల్, ఇద్రీస్, గుండు నాగేష్ స్థానిక మున్సిపల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి



**మొదటి పేజీ తరువాయి...**

స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (92) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ%-% 53, ఇతర శాఖలకు %-% 39, మొత్తం 92 దరఖాస్తులు అందాయి అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ హాస్టల్స్, పాఠశాల విద్యార్థులకు అందించే ఆహారాన్ని తయారు చేసే చోటు, వంటగది పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు పని చేయాలన్నారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా తయారు చేయాలని, డూప్లికేట్ ఓటర్లను తీసివేయాలని సూచించారు. ఈ నెల 6వ తేదీన నిర్వహించే గణేష్ నిమజ్జనంలో కావలసిన ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి సంఘటనలు జరగకుండ చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గణనాధుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**మొదటి పేజీ తరువాయి...**

రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్లోని గణేష్ నగర్, మార్కండేయ నగర్, బంగారు మైసమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో శంషాబాద్ మండలం మాజీ జడ్పిటిసి నీరటీ తన్వీరాజ్, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆ గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితాల్లో విఘ్నాన తొలగించి అందరికీ ఐశ్వర్యం ఆరోగ్యం ప్రసాదించాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. వాడవాడల వెలసిన గణేష్





మండపాలలో భక్తులతో పూజలు నిర్వహించుకోవాలని కోరారు. గణపతి నవరాత్రుల సందర్భంగా అన్నీ మండపాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు చూడాలన్నారు. ఈ సంవత్సరం వినాయక మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్పష్టం చేశారు. విఘ్నాలను తొలగించే విగ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు దండు ఇస్తారి, రమేష్ యాదవ్, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్, శేఖర్, అశోక్, రాజ్ కుమార్, రాము గౌడ్, ప్రభాకర్ గౌడ్, మల్లికార్జున్, నీళ్ల శ్రీధర్ గౌడ్, శివాజీ, కుమార్ గౌడ్, మహేష్ ముదిరాజ్, ప్రేమ్ గౌడ్, ధనుంజయ్, కాలనీ అసోసియేషన్ నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సాధనలో వ్యవసాయానిది కీలక పాత్ర

**ఆకుకూరల సాగు కి రోబోల తోడ్పాటు**


**మానవ రహిత వ్యవసాయ లక్ష్యసాధనలో తొలి అడుగు**

**పిజెటిఏయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**

**15 వ్యవసాయ ఆధారిత అంకుర సంస్థలకు పిజెటిఏయు గుర్తింపు పత్రాలు జారీచేసిన ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి) వికసిత్ భారత్ సాధనలో వ్యవసాయానిది కీలక పాత్ర అని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని అగ్రి హబ్ ఇన్నోవేషన్ సెంటర్లో సోమవారం 15 వ్యవసాయ ఆధారిత అంకుర సంస్థలకు గుర్తింపు పత్రాలని ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అందజేశారు. ఈ సంస్థలు పిజెటిఏయు అగ్రి హబ్ ఇన్నోవేషన్ సెంటర్ లో విజయవంతంగా సాంకేతిక శిక్షణ పూర్తి చేసుకున్నాయి. అగ్రి హబ్ తరఫున ఇప్పటికి సుమారు 150 అంకుర సంస్థలకు నాబార్డ్ సహాయంతో తోడ్పాటు నందించామని జానయ్య వివరించారు. ఇందులో భాగంగా కూరగాయల సాగులో మానవ ప్రమేయం తగ్గించి రైతులకు తోడ్పాటు అందించేందుకు ఇంజనీరింగ్ విద్యార్థులు ఆవిష్కరించిన రోబో ని అల్దాస్ జానయ్య ఈ కార్యక్రమంలో లాంఛనంగా ప్రారంభించారు. అలాగే గ్రామీణ యువత, అభ్యుదయ రైతులకు చేయూతనందించే కార్యక్రమంలో భాగంగా నాబార్డ్ ఆర్థిక సహకారాన్ని ఆరుగురికి అందజేశారు. అంతేకాకుండా మరో రెండు అంకుర సంస్థలకు ఒక్కొక్క దానికి 40 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సాయం పిజెటిఏయు అగ్రి హబ్ ద్వారా అందజేశారు. 2047 నాటికి భారతదేశాన్ని వికసిత భారత్ గా రూపొందించాలన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నాయని అల్దాస్ జానయ్య అన్నారు. ఆ వికసిత్ భారత్ సాధనలో వ్యవసాయానిది కీలకపాత్ర అని ఆయన స్పష్టం చేశారు.




దేశ సంపద మూలాలు ఈనాటికీ గ్రామీణ భారతంలో, వ్యవసాయ రంగంలోనే కేంద్రీకృతమై ఉన్నందున ఈ రంగాలకి పెద్దపీట వేసి వ్యవసాయంతో పాటు వ్యవసాయ పరిశ్రమలు, వ్యవసాయ ఆధారిత అంకుర సంస్థలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని జానయ్య తెలిపారు.

ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా నాబార్డ్ డిజిఎం దీప్తి, డబ్ల్యూఈ హబ్ ప్రతినిధి సీత, పిజెటిఏయు రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్, ఎజి హబ్ ఎండి వెంకటేశ్వర్లు, వివిధ అంకుర సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభిమానుల మధ్య మహేందర్ పటేల్ జన్మదిన వేడుకలు



తాండూర్ సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా తాండూరు మండలం మిట్ట బాస్పల్లి గ్రామానికి చెందిన (మాజీ పోలీస్ పటేల్) మహేందర్ పటేల్ జన్మదిన వేడుకలు స్థానిక మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి పలువురు, గ్రామ పెద్దలు, యూత్ ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం రోజు స్థానిక ఊరడమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ పెద్దలు పెద్ద ఇస్మాయిల్, బాబా,జగదీశ్ సమక్షంలో కేకు కట్ చేయించి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం మహేందర్ పటేల్ కు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పైన చూపిన అభిమానాన్ని నేను ఎన్నటికీ మర్చిపోలేనని చెప్పారు. నా సొంత గ్రామములో ఇంతమంది అభిమానంతో తన జన్మదిన వేడుకలను జరిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు పెద్దలు యువకులు , అభిమానులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో చిన్నారి దుర్మరణం



అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి) రోడ్డు ప్రమాదంలో ఓ చిన్నారి మృతి ఒడిలోకి చేరిన దుర్ఘటన అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై మాధవరావు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా లష్కర్ గుడాలో నివసిస్తున్న కల్లం నరేష్ వృత్తిరీత్యా ఆటోడ్రైవర్. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటకు చెందిన నరేష్ బ్రతుకుతెరువు కోసం ఇక్కడకు వచ్చి తన కుటుంబ సభ్యులతో కలసి నివసిస్తున్నాడు.ఈ క్రమంలో నరేష్ అశోక్ లేలాండ్ గూడ్స్ క్యారియర్( లేలాండ్) (టీఎస్ 30 టి 6682) వెనుక వైపున అతని కుమారుడు కల్లం.లోహిత్(13 నెలలు) బంతితో ఆడుకుంటున్నాడు.అది గమనించని నరేష్ తన ట్రాలీ వాహనాన్ని రివర్స్ తీస్తుండగా వెనుక వైపు ఎడమ టైరు క్రింద బాలుడి తల పడడంతో తలకు తీవ్ర గాయాలై ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వై. అశోక్ కుమార్ పర్యవేక్షణలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై మాధవరావు తెలిపారు

# ఘోష్ కమిషన్ పక్కా పొలిటికల్ కమిషన్.

**బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు డి.వెంకట్**

మోమిన్పేట్ సెప్టెంబర్, 1 ప్రజా జ్యోతి కాళేశ్వరం ప్రాజెక్టు పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదేశాలమేరకు ఈ రోజు మోమిన్ పేట్ మండలం లో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు డి వెంకట్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం పైన కుట్ర చేస్తున్నది. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించాలని చూస్తున్నారు.ప్రజా సమస్యల పైన కాకుండా



కేవలం కాలేశ్వరం పైన చర్చలు జరపడం మరియు సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం వంటివి చేసి పూర్తిగా ప్రాజెక్టును మూసి వేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. బీజేపీ పార్టీ మరియు కాంగ్రెస్ పార్టీ కలిసి కాళేశ్వరంపైన చేస్తున్న ఈ కుట్రలను ప్రజలు సహించరు. ప్రజలు త్వరలో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచులు సాయిలు. అంజన్న.కాశిరాం. తిరుపతిరెడ్డి. మహబూబ్ అలీ. రాజ. శ్రీను. సందీపు. బుచ్చన్న పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

# ఈనెల 3, 4, 8, 9, 10 తేదీల్లో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం రెండవ విడత సంయుక్త కౌన్సిలింగ్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం మరియు పివి నరసింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయాల పరిధిలోని వివిధ వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ నెల (సెప్టెంబర్) 3, 4, 8, 9, 10 తేదీల్లో రెండవ విడత సంయుక్త కౌన్సిలింగ్ ను నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఈనెల 3, 4, 8, 9, 10 తేదీల్లో ప్రతిరోజూ ఉదయం 10 గంటలకి ఈ రెండవ విడత కౌన్సిలింగ్ జరగనుందని ఆయన తెలిపారు. ఈ కౌన్సిలింగ్ కు సంబంధించిన పూర్తి వివరాల కోసం విశ్వవిద్యాలయం వెబ్ సైట్ ను సందర్శించవచ్చని డాక్టర్ విద్యాసాగర్ సూచించారు.

# ఒక లక్ష ఒక్క రూపాయికి గణనాధుని లడ్డును దక్కించుకున్న 93 బ్లాక్ ప్రెసిడెంట్ జయకుమార్ గుప్త



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి) :**

కొల్లరు ఫేస్ 2, కేసీఆర్ నగర్ లోని 93 బ్లాక్ వినాయకుడి లడ్డు ను ఒక లక్ష ఒక్క రూపాయికి బ్లాక్ ప్రెసిడెంట్ ఎల్లకొండ జయకుమార్ గుప్త దక్కించుకున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 93..బ్లాక్ లో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేలంపాటలో గణనాధుని లడ్డును ఒక లక్ష ఒక్క రూపాయికి జయకుమార్ పాడుకున్నారు. కమిటీ సభ్యులు ఆయనను శాలువతో సన్మానించి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం జయకుమార్ మాట్లాడుతూ విగ్నేశ్వరునికి కృప ప్రతి ఒక్కరిపై ఉండాలని, గణనాధిని ఆశీర్వాదంతో లడ్డును దక్కించుకివడం తన అదృష్టమన్నారు. బ్లాక్ లోని ఇంటి యజమానులందరు తమ పూర్తి సహకారాలను అందిస్తున్నారని, వారి సహకారంతో 93..బ్లాక్ ను మరింత అభివృద్ధి చేస్తానని జయకుమార్ తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్థానిక నేతలు, 93 బ్లాక్ ఇంటి యజమానులు పాల్గొన్నారు.

# తెలంగాణ నీళ్లను ఆంధ్రాకు అప్పగించే కుట్రలు

## సీబీఐ పేరుతో కాళేశ్వరం మూసేసే పన్నాగాలు

## కెసిఆర్ పై కాంగ్రెస్, బీజేపీ కుట్రలో భాగమే సీబీఐ విచారణ

## ఇది ముమ్మాటికీ బడే బాయ్, చోటే బాయ్ కుమ్మక్కు రాజకీయం

## కేసీఆర్ పై కుట్రలు చేస్తే ఊరుకునేది లేదు రవీందర్ యాదవ్





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కుట్రలకు పాల్పడుతున్నదని శేరిలింగంపల్లి యువనేత, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ అన్నారు.సోమవారం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణను రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకు అప్పగిండాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను శాశ్వతంగా మూసేసి, నదీ జలాలను ఆంధ్రాకు తరలించేందుకు సీఎం రేవంత్ కుట్రలో భాగం ఇదన్నారు. సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే ప్రాజెక్ట్‌ను పూర్తిగా మూసేయడమేనని యువనేత రవీందర్ యాదవ్ మండిపడ్డారు. నిన్నటిదాకా సీబీఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చినట్లు అని ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న శక్తులు, వాటి ఉద్దేశాలేమిటో ప్రజలకు తెలుపాలని డిమాండ్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను శేరిలింగంపల్లి గులాబీ శ్రేణులు ఎదుర్కోవాలని రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఇది కేసీఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదన్నారు.తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే జరుగుతున్నదన్నారు. ఇది కచ్చితంగా కాంగ్రెస్ బీజేపీ ఆడుతున్న నాటకం, వాళ్లు చేస్తున్న కుట్రే అని సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ తెలిపారు.కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటామన్నారు. ఓటుకు నోటు దొంగలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు, బీజేపీ డైరెక్షన్‌లో కేసీఆర్‌పై కుట్ర చేస్తున్నట్లు దుయ్యబట్టారు.కాళేశ్వరంపై ఎలాంటి అవినీతి జరగలేదన్నారు.కేసీఆర్ పై విచారణ అంటేనే తెలంగాణ రైతాంగాన్ని అవమానించినట్లే అన్నారు.బడే భాయ్.. చోటే భాయ్ లు కలిసి కేసీఆర్‌ను తట్టుకోలేక కుట్రలు పన్నుతున్నార న్నారు.తెలంగాణ కోసం చావు నోట్లో తలపెట్టి పోరాడిన కేసీఆర్ పై కుట్రలు చేస్తే ఊరుకునేది లేదని రవీందర్ యాదవ్ హెచ్చరించారు.కమిషన్ నివేదికపై మాట్లాడేందుకు సమయం ఇవ్వకుండా ప్రభుత్వం గొంతు నొక్కిందన్నారు.తెలంగాణ కోసం ఏనాడు జైలుకు వెళ్లని వ్యక్తి, జై తెలంగాణ నినాదం చేయని వ్యక్తి, తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజలంతా గమనిస్తున్నారని, ప్రజాక్షేత్రంలో రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం తప్పదని రవీందర్ యాదవ్ హెచ్చరించారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులు దీవెనలతో ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలి

**- కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

## మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)**

విఘ్నేశ్వరుని ఆశీస్సులు దీవెనలతో ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గణనాథుని నవరాత్రుల సందర్భంగా రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవ్పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్, బాబుల్ రెడ్డి నగర్, సాయిబాబా నగర్, లక్ష్మీగూడా, నేతాజీ నగర్, శ్రీరామ్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూఎలాంటి అవాంఛనీయ ఘటనలు ప్రజలందరూ శాంతి యుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని తెలిపారు. విఘ్నేశ్వరుడి చల్లని ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. అదే విధంగా వర్షాల నేపథ్యంలో మండప నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ఇబ్బందులు సమస్యలు తలెత్తిన తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ లోని బిజెపి నాయకులు, కార్యకర్తలు, వినాయక మండపాల నిర్వాహకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పలు వినాయక మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి) :**శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 15బి బ్లాక్,18బి బ్లాక్,21బి బ్లాక్, ప్రగతి నగర్ మీ సేవ వద్ద స్థానికులు ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాల వద్దకు పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వినాయక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డినీ, ఇతర నాయకులను మహా గణపతి మండప పెద్దలు శాలువాలతో సన్మానించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి ఆ విఘ్నేశ్వర స్వామి వారిని ప్రజలు అందరు చల్లగా ఆయురారోగ్యాలతో వుండేలా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చర్ల రామకృష్ణా రెడ్డి, గడ్డం రాజేశ్వర రెడ్డి, మాయ రాజయ్య, గంగుల రాజిరెడ్డి, దొడ్ల రామిరెడ్డి, విష్ణు గుప్త, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి, ఈ రెడ్డి దేవేందర్ రెడ్డి, మాయ బాలనర్శయ్య, వెంకట్ రెడ్డి, పంతం వెంకటేష్, డాకురి అక్కిరెడ్డి, కర్ల తిరుపతి రెడ్డి, అన్వేష్ నాయుడు, హనుమంత్ రెడ్డి, చర్ల సత్యనారాయణ రెడ్డి, మల్లేశ్ యాదవ్, శరత్ రెడ్డి, రాజనర్సింహ రెడ్డి, శ్రీనివాస రావు, దొడ్ల సాయి రెడ్డి, ప్రసాద్, అజయ్ తివారి, ప్రకాశ్, ఉపేందర్, కూర జగదీశ్వర్, వెంకట్ రెడ్డి, అనిల్, రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీ కాంత్, మహిపాల్ రెడ్డి, రవి, వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మమ్మ యాదవ్, మంజుల, భూ లక్ష్మీ, నాయకులు, వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు

# స్వచ్ మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**22వ డివిజన్ డిడి కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)** స్వచ్ మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళిక లో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 22వ డివిజన్ డిడి కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అవసరమైన సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పవన్నారు.

ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెళ్ళిరా గణపయ్యా... మళ్ళీ రావయ్యా

**నిమజ్జనానికి తరలిన మేడిపల్లి ప్రింట్ మీడియా క్లబ్ గణనాథుడు.**



**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** మేడిపల్లి మండల ప్రింట్ మీడియా క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బొజ్జగణపయ్య ఆరురోజుల పాటు నిత్యం వి శేష పూజలందుకున్న అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిర్రా శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వడ్డెమాను సుందర్. కోశాధికారి మరాటి మల్లేష్.ముఖ్య సలహాదారు కల్యాగి ఎల్లయ్య ,ఉపాధ్యక్షులు ఎ స్.సాగర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీలు చిన్నం మధు ,చిన్నం గణేష్,కార్యవర్గ సభ్యులు ,జక్కు భగీరధ్ రెడ్డి. నరేందర్ యాదవ్ ,సభ్యులు విష్ణు గౌడ్ లు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో 42% బీసీ బిల్లును ప్రవేశపెట్టడం హర్షనీయం

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి) :** అసెంబ్లీ సాక్షిగా బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ అసెంబ్లీలో బిసి బిల్లు ప్రవేశ పెట్టిన మంత్రి సితక్క ఆ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం హర్షణీయం అని అన్నారు. గతంలో ఉన్నటువంటి రిజర్వేషన్లు యాభై శాతం మించకూడదనే నిబంధన జీవోను రద్దుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ కి ఆమోదం కోసం పంపడం ఇది బిసి ప్రజలకు హర్షించదగ్గ విషయమన్నారు. బిసిలకు స్థానిక సంస్థల్లో రాబోయే ఎన్నికల్లో 42% కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించడంతో ప్రతిపక్ష పార్టీలకు కంటిమీద కునుకు లేకుండా ఉందని, చిత్తశుద్ధి ఉంటే ప్రతిపక్షాలు కూడా స్థానిక సంస్థల్లో 42% ప్రకటించి ఎన్నికలో పోటీచేయలని జిల్లా గణేష్ అన్నారు.

# సిపిఎస్ రద్దు చేయాలి



**పాత పెన్షన్ విధానం అమలు చేయాలి**

**బషీరాబాద్ మండల పిఆర్ టియు అధ్యక్షుడు నరసింహారెడ్డి**

**బషీరాబాద్ సెప్టెంబర్01ప్రజా జ్యోతి** సిపిఎస్ రద్దు చేయాలి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పిఆర్టియు బషీరా బాద్ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి అన్నారు. పిఆర్ టియు టిఎస్రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం రోజు బషీరాబాద్ మండల శాఖ అధ్యక్షులు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మండలం లోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు భారిగా హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ కి తరలి వెళ్ళి సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని నినదిస్తూ కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధాప్యంలో లక్షలాది ఉద్యోగుల భద్రాతను కుటుంబాల సంక్షేమాన్ని బలి తీసుకున్న స్కీం సిపిఎస్ అని ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థిక సామాజిక భద్రత కల్పించకుండా పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడిదారులకు లాభం చేకూర్చే విధంగా ఉన్న సిపిఎస్ విధానాన్ని ఉద్యోగులు ఎన్నో రోజుల నుంచి రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పాత పెన్షన్ విధానము అమలు చేయాలని డిమాండ్ చేశారు. పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ తలపెట్టిన నేటి సిపిఎస్ మహాధర్నకు తరలివచ్చి విజయవంతం చేసిన గౌరవ ప్రాథమిక సభ్యులకు రాష్ట్ర జిల్లా మండల కార్యవర్గ సభ్యులకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలని బషీరాబాద్ మండల పిఆర్టియు శాఖ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాద్యులు శ్రీధర్ రెడ్డి రవికాంత్, ఈశ్వర్, ప్రధానకార్యదర్శి రవిందర్, సభ్యులు ఆయూబ్ పాషా, చంద్రశేఖర్ రెడ్డి, మౌలానా, సురేష్ బాబు, నర్సిములు, విజయ్, భీమప్ప, అనిల్ గాయత్రి ,అన్నపూర్ణ, సాదియనౌషీన్, తదితరులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్లొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ గజ్జల రామచంద్రారెడ్డి

**బిజెపి నాయకులు తులసి ముఖేష్,**



**మహేశ్వరం సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జిల్లెలగూడలో ఓంకార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు వినాయక మండపం వద్ద కన్నుల పండుగగా జరుగుతున్నాయి. మాజీ కార్పొరేటర్ గజ్జల రామచంద్రారెడ్డి, బిజెపి నాయకులు తులసి ముఖేష్, ముదిరాజ్ ,మహేష్ ముదిరాజ్ కాంగ్రెస్ నాయకుడు బచ్చనబోయిన రమేష్ యాదవ్ వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నరేష్ యాదవ్, ఉదయ్ కుమార్ ముదిరాజ్, రాజు, ముత్తయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా విఘ్నేశ్వరుని నిమజ్జనం

**నిమజ్జనంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు**

**విఘ్నేశ్వరుని లడ్డును 26 వేలకు దక్కించుకున్న మహమ్మద్ అత్తార్**



**చేవెళ్ల సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో వాడవాడలో వినాయక చవితి ఉత్సవాలు ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని శ్రీ చైతన్య జూనియర్ డిగ్రీ కళాశాల పల్లవి కిడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో వినాయక నిమర్జనం శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. శుభ యాత్రలో భాగంగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వినాయకుని పెద్ద లడ్డును మహమ్మద్ అత్తార్ 26 వేలకు, రెండవ లడ్డును కళాశాల విద్యార్థులు ప్రశాంత్ మహిపాల్ మహమ్మద్ కైఫ్ 35వేలకు మూడవ లడ్డును సీఈసీ సెకండియర్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 21 వేల రూపాయలకు దక్కించుకున్నారు. పల్లవి కిడ్స్ స్కూల్ వినాయకుని లడ్డూను శ్రీ మాణిక్యం 35వేలకు కైవసం చేసుకున్నారు. వినాయకుని శోభ యాత్రలో కుల మత వర్గాలకు అతీతంగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. గణపతి పప్పా మోరియా ఆదాలడ్డు చోరియ, భక్తి గీతాలు ఆలాపిస్తూ నృత్యాలు చేస్తూ వినాయకుని శ్రీ వెంకటేశ్వర పుష్కరినీ కి నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శేఖర్, డైరెక్టర్ శ్రీకాంత్, క్రాంతి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

## అంజయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి



**మహేశ్వరం, సెప్టెంబర్ 01,)ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం సరస్వతి గూడ గ్రామంలో మాదరమోని అంజయ్య మేకల పిల్లలును తన మేకల దొడ్డిలో ఆదివారం రోజున మధ్యాహ్నం మూడు గంటల సమయంలో గుర్తుతెలియని అడవి మృగాలు ఇరవై మూడు (23) మేక పిల్లలను మేడ భాగంలో కొరకి చంపడం జరిగింది. అటవీ అధికారులు ఏ జంతువు అనేది ఎంక్వయిరీ చేయడం జరుగుతుందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మేక పిల్లలను చూసి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంగా 10,000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో (వెటర్నరీ డాక్టర్ ) గ్రామ స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి.గ్రామ సెక్రెటరీ కన్యాకుమారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూసారమోని ముఖేష్ ,భూసారమోని మల్లేష్ ,అల్వాల మహేందర్, పుచ్చల విజేందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పై ఎన్ని కుట్రలు చేసిన

# ఫలితం శూన్యం

**రాబోయే రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.**

**ప్రజల సమస్యలను గాలికి వదిలి కుట్ర రాజకీయాలు చేస్తున్నారు.**

**యాలాల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి,**




**యాలాల్ఆగస్టు 1 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ కెసిఆర్ పై చేస్తున్న కుట్రలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని బి ఆర్ఎస్ పార్టీ యాలాల మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు సోమవారం మీడియా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ..... కాలేశ్వరం పేరుతో కెసిఆర్ పై కేసులు నమోదు చేసి ఆనందాన్ని పొందేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ పైశాచిక ఆనందం పొందాలని చూస్తుందని కాలేశ్వరం ప్రాజెక్టు విచారణ పేరుతో ఏర్పాటు చేసిన గోష్ కమిషన్ తప్పుడు ప్రచారం చేసి కేసీఆర్ పై కేసులు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుందని అన్నారు. మండల టిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని హెచ్చరించారు.ప్రజల ముందు పెట్టకుండా ఆదివారం రోజు కూడా అసెంబ్లీని నిర్వహించి కాలేశ్వరం పై చర్చ జరపడం ఏంది అని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.ఇదంతా తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు.తాండూరు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చినప్పటికీ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. మండలంలో ఇసుక ఎర్రమట్టి తరలించేందుకు మాఫియా తయారైందని ఆరోపించారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.తమ్ముడు శ్రీనివాస్ రెడ్డి. కనుసైగల్లో ఇదంతా జరుగుతుందని ఆరోపించారు. ప్రజల సమస్యలను గాలికి వదిలిపెట్టి బురద జల్లే రాజకీయాలను చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులపై విరుచుకు పడ్డారు.రోడ్లు బాగా లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇవి ఏవి తెలియనట్లు కాంగ్రెస్ పార్టీ వ్యవహారిస్తునట్లు మరోవైపు అధికంగా వర్షాలు కురిసి రైతుల పంటలు నష్టపోయినప్పటికీ రైతులను పరామర్శించిన దాఖలాలు లేవని అన్నారు.యూరియా కోసం రైతులు ఆందోళన చెందుతుంటే అధికార పార్టీ నాయకులు యూరియాను పక్కదారి పట్టిస్తున్నారని విశ్వసనీయ సమాచారం ఉందని అన్నారు.ఫర్టిలైజర్ దుకాణాల పై ఆరోపణలు వస్తున్నప్పటికీ పట్టించుకోవడం లేదని అందుకు ఉదాహరణ లక్షణ పూర్ చౌరస్తాలో ఉన్న ధనలక్ష్మి ఫర్టిలైజర్ షాప్ లో అధిక ధరలకు మందులు విక్రయిస్తు న్నారని ఆరోపణలు ఉన్న ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యే నిధులను వినియోగించడంలో బిజెపి కాంగ్రెస్ కలిసి కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీని ప్రజల్లో దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.ఈ రెండు పార్టీల వైఖరి చూస్తే బడబాయ్ చోటాభై ఈ కలిసి పనిచేస్తున్నారు. అని విమర్శిం చారు.బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించారు.పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యాలాల వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షులు వడ్డే రాములు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి,లాలూ ముదిరాజ్,రఘు రెడ్డి,కృష్ణ కుమార్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియాతో గులికల యూరియాకు చెక్

**నానో యూరియా పిచికారీతో నేరుగా మొక్కలకు నత్రజని**

**పంటల్లో అధిక దిగుబడునిచ్చే మెండైన అవకాశాలు**

**తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు పొందవచ్చు**

**నానో యూరియా, నానో డిఏపిపై రైతులకు అవగాహన**



**యాచారం, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** లిక్విడ్ రూపంలో ఉండే నానో యూరియాలోనూ యూరియాతో సమానమైన నత్రజని ఉండడంతో పాటు పైగా దీని రవాణా, నిల్వ, వినియోగం కూడా సులభంగా ఉంటుందని తద్వారా రైతులకు ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుందని వ్యవసాయ అధికారులు అన్నారు. సోమవారం రైతు వేదిక వద్ద నానో యూరియా, నానో డీఏపీ వాడకంపై వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నానో యూరియాతో గులికల యూరియాకు చెక్ పెట్టవచ్చని అన్ని పంటలకు వాడొచ్చని అన్నారు. అర లీటరు నానో యూరియా బస్తా యూరియాతో సమానమని పంటలలో ఎనిమిది శాతం అధిక దిగుబడులను ఇచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. పంట వేసిన అనంతరం పిలకలు వచ్చే దశ నుంచి నానో యూరియా పిచికారి చేయాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారని తెలిపారు. పంటలకు నానో యూరియా పిచికారి చేయడం వల్ల నత్రజని నేరుగా మొక్కలకు చేరుతుందని ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాక 8 శాతం వరకు దిగుబడులని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయని అన్నారు. నానో యూరియా వాడకంతో వరి, మొక్కజొన్న, ప్రత్తి, జొన్న , కంది, పండ్ల, కూరగాయల పంటల్లో మంచి దిగుబడి వస్తుందనీ తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు పొందుతున్నారని చెప్పారు.

ఈ క్రమంలో రైతులు నానో యూరియా, నానో డీఏపీని వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల

వ్యవసాయ అధికారి రవినాథ్, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# చందనగర్ పోలీసులచే
# బాలల కిడ్నాప్ ముఠా అరెస్టు





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్,సైబరాబాద్ సంగారెడ్డి జిల్లాల్లో ఐదు సంవత్సరాలుగా నేరాలకు పాల్పడుతున్న బాలల కిడ్నాప్ ముఠాను చందానగర్ పోలీస్ స్టేషన్ పోలీసులు అరెస్టు చేశారు.తన 4 సంవత్సరాల కుమారుడు అఖిల్ 26.08.2025న లింగంపల్లి లోని పోచమ్మ ఆలయం సమీపంలోని తమ గుడిసె నుండి ఆసుపత్రికి వెళ్లగా అదృశ్యమయ్యాడని ఒక మహిళ ఫిర్యాదు చేసింది. స్థానికంగా వెతికినా బాలుడి ఆచూకీ లభించలేదు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. దర్యాప్తులో, ప్రధాన నిందితుడిని అరెస్టు చేశారు, అతను మరో ముగ్గురితో పాటు కిడ్నాప్‌లో పాల్గొన్నట్లు తేలింది.రైల్వే స్టేషన్లు మరియు ఏకాంత ప్రదేశాలలో ఐదు సంవత్సరాల వయస్సు గల పిల్లలను నిందితుడు గుర్తిస్తాడు. కొన్ని రోజులు కాపలాగా ఉన్న తర్వాత అతను అబ్బాయిలను కిడ్నాప్ చేసి, తన సహచరులైన మోహా ఆసిఫ్ మరియు శ్రీమతి రిజ్వానా ద్వారా పిల్లలు అవసరం ఉన్న తల్లిదండ్రులకు అమ్మేస్తాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిందితులు1. చిలుకూరి రాజు, ఆక్యుపంక్చర్: ఆయుర్వేద మెడిసిన్ ప్రాక్టీస్ ఆర్/ఓ. పతంచెరువు, సంగారెడ్డి జిల్లా.2. మొహమ్మద్ ఆసిఫ్ ఆక్యుపంక్చర్: కూరగాయల విక్రేత, ఆక్యుపంక్చర్: ఆయుర్వేద పతంచెరువు, సంగారెడ్డి జిల్లా. 3. శ్రీమతి రిజ్వానా, ఆక్యుపంక్చర్: బిఎఎంఎస్ ఆర్/ఓ. సిద్దిపేట, మెదక్ జిల్లా. 4. నర్సింహారెడ్డి, ఆక్యుపంక్చర్: మాసన్, ఆయుర్వేద మూసాపేట, హైదరాబాద్5. బాలరాజు ఆయుర్వేద పతంచెరువు, సంగారెడ్డి జిల్లా.ఎ-1 చిలుకూరి రాజు: జెపి కాలనీ, పతంచెరువు నివాసి, ఆయుర్వేద దుకాణం నడుపుతున్నాడు. నాలుగు సంవత్సరాల క్రితం, అతనుకాచిగూడ రైల్వే స్టేషన్ నుండి ఒక ఆడ శిశువును కిడ్నాప్ చేసి ₹42,000 కు అమ్మేశాడు. అప్పటి నుండి, అతను సహచరులతో ఇలాంటి నేరాలను కొనసాగించాడు.ఏ-2 మొహమ్మద్ ఆసిఫ్: పటాన్‌చెరువు నివాసి, కూరగాయల వ్యాపారి. రిజ్వానా ద్వారా పిల్లలు లేని తల్లిదండ్రులకు కిడ్నాప్ చేయబడిన పిల్లలను సరఫరా చేయడానికి రాజు (ఏ-1)తో భాగస్వామ్యం కుదుర్చుకున్నాడు.ఏ-3 రిజ్వానా: సిద్ధిపేట నివాసి, నర్సింగ్ క్లినిక్ నడుపుతున్నాడు. ఆసిఫ్ (ఏ-2) పిల్లలను ఏర్పాటు చేయమని అభ్యర్థించాడు,ఆమె రాజు (ఏ-1)ని కలిగి ఉంది.ఏ-4 నర్సింహ రెడ్డి: రాజు (%ూ%-1) స్నేహితుడు,26.08.2025న లింగంపల్లి నుండి అఖిల్‌ను కిడ్నాప్ చేయడంలో సహాయం చేశాడు.శిశువులను గుర్తించి భద్రపరిచే ప్రక్రియలో నిందితుడు రాజు (ఏ-1) కాచిగూడ, లింగంపల్లి ప్రాంతాలకు వెళ్లి మొహమ్మద్ ఆసిఫ్ మరియు శ్రీమతి రిజ్వానాతో కలిసి పిల్లలను కిడ్నాప్ చేసి చెల్లింపు ఆధారంగా పిల్లల అవసరం ఉన్న తల్లిదండ్రులకు విక్రయించాడు.ఈ ప్రక్రియలో, పటాన్‌చెరువుకు చెందిన తల్లిదండ్రులలో ఒకరు మూడు రోజులు మరియు ఒక రోజు వయస్సు గల తన ఇద్దరు పిల్లలను మొహమ్మద్ ఆసిఫ్ ద్వారా చెల్లింపుపై పేద తల్లిదండ్రులకు విక్రయించినట్లు కూడా గుర్తించబడింది.రక్షించబడిన (ఆరుగురు) పిల్లలను సురక్షిత కస్టడీ కోసం మరియు తదుపరి ప్రక్రియ కోసం జిల్లా బాలల రక్షణ అధికారికి అప్పగిస్తున్నారు.కిడ్నాప్ చేయబడిన పిల్లలు..1) అఖిల్, 5 సంవత్సరాలు,2) అరుణ్, 2 సంవత్సరాలు.3) అమ్ములు, 8 నెలలు. (ఇంకా తల్లిదండ్రులను గుర్తించలేదు 4) లాస్య, 5 సంవత్సరాలు. (ఇంకా తల్లిదండ్రులను గుర్తించలేదు.5) ఆదివిక్, 2 సంవత్సరాలు. (గుర్తించబడింది.6) ప్రియ, 1 సంవత్సరం. (గుర్తించబడింది)నిందితుల కేసు విచారణలో రూ.5,00,000/- (ఐదు లక్షలు) స్వాధీనం చేసుకున్నారుపైన పేర్కొన్న అరెస్టులు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో మాదాపూర్ జోన్ డీసీపీ నాయకత్వంలో మియాపూర్ డివిజన్ ఏసీపీ చందానగర్ ఎస్‌హెచ్‌ఓ సిబ్బంది సంయుక్త ప్రయత్నాలతో నిందితులను పట్టుకున్నారు.

## ఎన్ని ప్రభుత్వాలు మారిన పేదోడికీ న్యాయం జరగడం లేదు

### సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు అంకగళ్ల కుమార్



**మహేశ్వరం, సెప్టెంబర్ 01,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం నేదునూరు గ్రామంలో అక్బర్ రెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 9 లో ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాల భూమి మీదికి నేదునూరు సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి మిద్దె యాదయ్య ఆధ్వర్యంలో వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు అంకగళ్ల కుమార్ మాట్లాడుతూ గత కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సిపిఎం పార్టీ పోరాటానికి దిగివచ్చి రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవారికి 60 గజాల చొప్పున ఇంటి స్థలం ఇచ్చారని అన్నారు. అప్పటి నుండి ఇప్పటివరకు పలుమార్లు ఆఫీసుల చుట్టూ అధికారుల చుట్టూ తిరిగిన పొజిషన్ చూపించకుండా దాట వేశారని అన్నారు. 155 మందికి ఇంటి సర్టిఫికెట్లు ఉన్నాయని గుర్తు చేశారు. పేరుకు మాత్రమే సర్టిఫికెట్ వచ్చి 60 చదరపు గజాలు ఉంది అని చెప్పుకునేంత వరకే అని అన్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారిన పేదోడికీ న్యాయం జరగడం లేదు అని మండిపడ్డారు. ప్రభుత్వానికి అధికారులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే సర్వే నెంబర్ 9 ని సర్వే చేసి లబ్ధిదారులందరికీ ప్లాట్ల అలాట్మెంట్ ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని అన్నారు.

లేనిపక్షంలో లబ్ధిదారులను ఏకం చేసి పొజిషన్ చూపెట్టేంతవరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్ని సాయిలు, మాజీ ఉపసర్పంచ్ వంగూరు యాదయ్య,మాజీ వార్డ్ సభ్యులు రాములు,చెన్నయ్య, రాములు, మైసయ్య, ఎ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

### నల్ల బ్యాడ్జెస్ తో కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపిన

### రంగారెడ్డి జిల్లా జేఏసీ కన్వీనర్ డాక్టర్ రామారావు



**కలెక్టరేట్ మహేశ్వరం,సెప్టెంబర్ 01, (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ,కార్మిక మరియు పెన్షనర్స్ జేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీన జరిగిన పెన్షన్ విద్రోహదినాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, కొంగరకలాన్ నందు ఉదయం 10:30 గంటలకు నల్ల బ్యాడ్జెస్ తో ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆర్ టీ సి కళ్యాణ మండపం, బాగ్ లింగంపల్లి, హైదరాబాద్ లో మధ్యాహ్నం 3 గంటలకు జరిగిన సమావేశానికి జిల్లా నుండి పెద్ద ఎత్తున హాజరు అయ్యారని రంగారెడ్డి జిల్లా జేఏసీ కన్వీనర్ డాక్టర్ రామారావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనేష్ కుమార్ నోరి,పి సి వెంకటేష్, గోపాల్ నాయక్, ఇస్మాయిల్, కుశాల్ జమ, నాగార్జున రావు, వెంకటప్ప, రాకేష్, రంగయ్య, శాంతి శ్రీ, మహేష్, సైదమ్మ, అలివేలు, పైలట్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ సేన ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులు

### చంప పేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** చంపాపేట్ డివిజన్లోని మాధవ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 7 లో శ్రీరామ్ సేన యూత్ వారి ఆధ్వర్యంలో గణనాధుని సన్నిధిలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ అమల దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని గణనాధునికి అభిషేకం పూజ నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పూజలో నూతన పనిని ప్రారంభించే ముందు పూజలు మూసిక వాహనుడు వినాయకుడికి పూజలు నిర్వహించడం జరుగుతుంది ఆతర్వాతనే ఇతర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అలాంటి స్వామికి నవరాత్రులు పూజలు చేస్తే సుఖశాంతులను ప్రసాదించగలరు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, ముదిరాజ్, దీపక్, ముదిరాజ్, మనోహర్, రంజిత్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## రాపిడ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా విగ్నేశ్వరుని నిమజ్జనం



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ సి బ్లాక్ రోడ్ నెంబర్ 19 లో రాపిడ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విగ్నేశ్వరుని నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా లడ్డు వేలం పాట వేసి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని యూత్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు, యూత్ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దివ్య, రత్న, సుమలత రెడ్డి, పవిత్ర, అర్చన, హేమ, లక్ష్మి, రాణి, విద్య, స్వాతి, సౌజన్య, సింధు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## టెక్ మహీంద్రాతో కాల్ సెంటర్‌ను ప్రారంభించిన కేర్ హాస్పిటల్స్



**హైదరాబాద్, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి) :** దేశంలోని ప్రముఖ ఆరోగ్య సంస్థలలో ఒకటైన కేర్ హాస్పిటల్స్ సోమవారం టెక్ మహీంద్రాతో కలిసి హైదరాబాద్‌లో ప్రపంచ ఆరోగ్య సేవల్లో ఉపయోగించే ఉత్తమ పద్ధతులతో అభివృద్ధి చేసిన అత్యాధునిక బహుభాషా కాల్ సెంటర్ ను ప్రారంభించినట్లు కేర్ హాస్పిటల్స్ సీనియర్ చీఫ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్ శలభ్ డాంగ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ రోగులు సులభంగా డాక్టర్లను, సేవలను సంప్రదించేందుకు, మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ఈ సెంటర్‌ను రూపొందించామని చెప్పారు. దీని ద్వారా రోగులకు అందుబాటులో, తక్కువ ఖర్చుతో కూడిన, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడమే కేర్ హాస్పిటల్స్ ముఖ్య లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్(క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్) వినోద్ రామన్, చీఫ్ హాస్పిటాలిటీ, పేషెంట్ ఎక్స్‌పీరియన్స్ ఆఫీసర్ విజయ్ సేథి, వైస్ ప్రెసిడెంట్, క్వాలిటీ, అక్రిడిటేషన్ రాజీవ్ చౌరే, నాంపల్లి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శశికాంత్ అగ్సారే, స్ట్రాటజీ, న్యూ ఇనిషియేటివ్స్ హెడ్ నవీన్ నారాయణన్, కాల్ సెంటర్ ఆపరేషన్స్ హెడ్ సిమ్రన్ కౌర్ సేథి పాల్గొన్నారు. టెక్ మహీంద్రా తరపున ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్ ఘురా, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణన్ కవిక్కల్, రీజినల్ ప్రాజెక్ట్ హెడ్ కార్తీక్ తో పాటు బిజినెస్ డెవలప్‌మెంట్, ట్రాన్స్‌ఫార్మేషన్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

### జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవాలంటే

# క్రమశిక్షణ అవసరం



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి)** జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి క్రమశిక్షణ,కఠోర శ్రమతోనే సాధ్యం అవుతుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. సికింద్రాబాద్ జింఖానా ఫ్రీడమ్ మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ డివిజన్ 69వ స్కూల్ గేమ్స్ కబడ్డీ,ఖోఖో పోటీలను సోమవారం ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు క్రీడలతో పాటు చదువు కూడా ఎంతో ముఖ్యమని,క్రీడల వలన శరీరధారుడ్యం పెంపొందడమే కాకుండా మానసిక ధైర్యం పెంపొందుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని,స్పోర్ట్స్ యూనివర్సిటీని నెలకొల్పి పిల్లలలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించడానికి కృషి చేస్తుందని తెలిపారు .కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి క్రీడలకు బడ్జెట్లో కూడా అధిక నిధులు కేటాయించేలా చేశారని,అంతేకాకుండా 2036వ సంవత్సరంలో నిర్వహించనున్న ఒలంపిక్ క్రీడలలో 2ఈవెంట్లను తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని,విద్యార్థినీ విద్యార్థులు కూడా ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని వినియోగించుకుని విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించి దేశంలో తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగరవేయాలని ఆకాంక్షించారు. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పరిచయ కార్యక్రమంలో ముఖ్యమంత్రి,కంటోన్మెంట్ ఎమ్మెల్యేను పరిచయం చేయడంతో ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రియదర్శిని,జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ సుధాకర్,డిప్యూటీ డిఈఓ గుండప్ప,ఇన్ స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ ప్రసన్న,మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమిని ఇండ్లు లేని నిరుపేదలకు ఇవ్వాలి

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి**




**చేవెళ్ల సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి):** ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిని ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో న్యాలట గ్రామ రెవెన్యూ పరిధిలోని 240 సర్వే నెంబర్ లో 7 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సోమవారం చేవెళ్లలోని ఎమ్మార్వో కృష్ణయ్యకు మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి మాట్లాడుతూ.. రామన్నగూడెం న్యాలాట సింగప్పగూడెం గ్రామాలలో చాలామంది నిరుపేదలకు ఇండ్లు లేవని 240 సర్వే నెంబర్ లో ఏడు ఎకరాల ప్రభుత్వ భూమిని గతంలో కొంతమంది నిరుపేదలకు ప్లాట్లు చేసి ఇచ్చారు కానీ కొంతమంది భూ బకాసురులు ఆ భూమిని కబ్జా చేశారు కొంతమంది రాజకీయ నాయకులు ప్లాట్ల చేసి క్రయవిక్రయాలు చేశారు. కాబట్టి ప్రభుత్వము అధికారులు చొరవ తీసుకొని కబ్జాకు గురి అయిన ప్లాట్లను ఆ గ్రామాలలో ఉండే నిరుపేదల అందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్ ఎన్ఎఫ్ఐడబ్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, గీతా పనివాళ్ల సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, రామన్నగూడెం గ్రామ శాఖ కార్యదర్శి పాపయ్య, ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ, నాన్చేరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్ నుంచి వెళ్లిన ఇద్దరు టీచర్లను వెనక్కి పంపించాలి

**మాదాపూర్ గ్రామ ప్రజలు**

**బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి భూర దిలీప్ గౌడ్**

**స్కూల్ పేరెంట్స్ మంద కుమార్**



**మహేశ్వరం, సెప్టెంబర్ 01,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమంలో విద్యాశాఖ జిల్లా అడిషనల్ డైరెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మాదాపూర్ గ్రామ అప్పర్ ప్రైమరీ స్కూల్ పాఠశాల లో ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు ఉన్నది ఇందులో గతంలో ఆరుగురు ఉపాధ్యాయులు ఉండడం జరిగింది కానీ గత 20 రోజుల క్రితం ఇద్దరు ఉపాధ్యాయులను లింగారెడ్డి సార్ గణితం, నరసింహ ఇంగ్లీష్ ఇద్దరు ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై వేరే పాఠశాలకు పంపించడం జరిగింది. ఇలా పంపీయడం వల్ల మాదాపూర్ పాఠశాలలో దాదాపు 80 మంది విద్యార్థుల కు అన్ని సబ్జెక్టుల కు ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల చదువులో వెనుకబడిపోవడం జరుగుతుంది. ఈ విషయంపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో విద్యాశాఖ ఏడిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి యధావిధిగా ఇద్దరు టీచర్లను మాదాపూర్ పాఠశాలకు పంపించగలరని లేనిపక్షంలో గ్రామంలో విద్యార్థులు పేరెంట్స్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు తెలుపుతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి భూర దిలీప్ గౌడ్, స్కూల్ పేరెంట్స్ మంద కుమార్, దండు భాస్కర్, మంద ప్రవీణ్, మంద యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మోండా డివిజన్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యం



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి)** మోండా డివిజన్ ను అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలిపేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు.మోండా డివిజన్ పరిధిలోని వెస్ట్ మారేడ్ పల్లి ఎరుకలబస్తీలో సోమవారం 61లక్షల 50వేల నిధులతో సిమెంటు రహదారుల పనులకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే,మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్,స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక లతో కలసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కంటోన్మెంట్ నియోజకవర్గ చరిత్రలో రాష్ట్ర విభజనకు ముందు,తరువాత ఈ స్థాయిలో నిధులు మంజూరు కాలేదని అన్నారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన అభ్యర్థన మేరకు ప్రత్యేక చొరవ చూపించి అదనపు నిధులను కేటాయిస్తున్నారని పేర్కొన్నారు .అభివృద్ధి లో భాగంగా మోండా డివిజన్ లో సిమెంట్ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర పనులకు 2కోట్ల 70లక్షల రూపాయల నిధులు మంజూర య్యాయని.ఆ నిధులలో నుండి సోమవారం 61లక్షల 50వేల రూపాయలతో సిమెంట్ రోడ్లకు భూమి పూజ చేసినట్లు తెలిపారు.మోండా డివిజన్ ను గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అభివృద్ధి విషయంలో అగ్రగామిగా నిలిపడమే కాకుండా ఆదర్శవంతంగా ఉండేలా తన వంతు కృషి చేస్తానని,మరిన్ని అదనపు నిధులను తీసుకువచ్చి డివిజన్ ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని తెలిపారు.అదనపు నిధుల మంజూరుకు ప్రత్యేక చొరవ చూపిన ముఖ్య మంత్రి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్,మేయర్ విజయ లక్ష్మి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు నాగేష్ యాదవ్,బద్రీనాథ్ యాదవ్,సంతోష్ యాదవ్, టెంపుల్ కమిటీ చైర్మన్ లు అరవింద్ యాదవ్, గౌరీశంకర్,నాయకులు నందికంటి రవి,బాబూ రావు,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జియాగూడలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం



**ప్రధాని మోదీ తల్లి పట్ల కాంగ్రెస్ నేతల అనుచిత వ్యాఖ్యలపై బీజేపీ నేతల ఆందోళన**

**హైదరాబాద్, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి) :** బీహార్ లో భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ తల్లి పట్ల కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం జియాగూడ బీజేపీ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. భాజపా నేతలు, కార్యకర్తలు కలిసి భీమ్నగర్ చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హోరెత్తించారు. రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసే సమయంలో పోలీసులకు, బీజేపీ నేతలకు తీవ్ర తోపులాట చోటు చేసుకోవడంతో జియాగూడ మెయిన్ రోడ్డులో సుమారు అరగంటపాటు ట్రాఫిక్ స్తంభించిపోయింది. పోలీసులు ఎంత అడ్డుకునే ప్రయత్నం చేసినా చివరికి బీజేపీ శ్రేణులు బలవంతంగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేయగలిగారు. ఈ సందర్భంగా భాజపా నేతలు మాట్లాడుతూ మాతృ మూర్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దౌర్భాగ్యకరం కరమని, కాంగ్రెస్ నేతలు ఎన్ని అవమానాలు చేసినా ప్రధాని మోదీ మరింత ఎదుగుతారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్వాన్ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ బి.శివకుమార్ యాదవ్, డివిజన్ మాజీ అధ్యక్షుడు జె.లక్ష్మీనారాయణ, జియాగూడ అధ్యక్షుడు జగదీశ్ యాదవ్, నేతలు జల్లెల వెంకటేశ్, బాబూరావు, రాంబాయ్, జె.జగదీశ్, సతీష్ పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుల్సుంపురా ఇన్స్ పెక్టర్ సునీల్ నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేసి నిరసనకారులను అరెస్టు చేసి సాయంత్రం వదిలేశారు.

# గణపతి మండపాల వద్ద అన్నదానాలు



**ఘట్ కేసర్, సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి )** గణపతి నవరాత్రి ఉత్సవాళ్ళో భాగంగా గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు,ఘట్ కేసర్, పోచారం శివార్లలో కొన్ని కాలనీ లలో 5రోజులకే గణపయ్య ల ను ఆట పాట లతో నిమజ్జనం చేశారు, పర్వతాపూర్, కాచాని సింగారం, వెంకట రమణ హిల్స్ కాలోని వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వినాయకుని మండపం వద్ద 5వ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు, కాలోని అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, జెనరల్ సెక్రెటరీ కే, వి, గౌడ్, బత్తుల ప్రభాకర్ తో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు,అనంతరం ముఖ్య అతిధిగా మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ కార్పొరేటర్ లను శాలువాతో సన్మానించారు, అనంతరం సాయి ప్రియ నగర్ రోడ్ 2లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అన్నదానం చేశారు, ట్రెసరర్ తుడి రవీందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి దేవేందర్ రెడ్డి, మహేందర్, రంజిత్ ప్రభాకర్ లు పాల్గొన్నారు, విష్ణు పూరి ఎంక్లవ్ అసోసియేషన్ కాలోని అధ్యక్షులు ఉమా మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, మాజీ కార్పొరేటర్ బండి సతీష్ గౌడ్,ను కాలోని వాసులుశాలువాతో సన్మా నించారు,

# ఎస్ జి ఎఫ్ జోనల్ క్రీడోత్సవాలు



**శామీర్ పేట్, సెప్టెంబర్ 01,(ప్రజాజ్యోతి)** ఉమ్మడి శామీర్ పేట 69వ ఎస్. జి .ఎఫ్. జోనల్ క్రీడోత్సవాలను సోమవారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధి జగన్ గూడ జీనియస్ గ్రామర్ హైస్కూల్ లో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మూడు చింతలపల్లి ఎంఈఓ భాగ్యమణి , శామీర్ పేట ఎంఈఓ కమలాకర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ లో వాలీబాల్, ఖో – ఖో , కబడ్డీ క్రీడాంశాలను నిర్వహిస్తున్నట్లు ఎస్ జి ఎఫ్ జోనల్ క్రీడల కార్యదర్శి గుర్రం సత్తిరెడ్డి తెలిపారు. ఉమ్మడి శామీర్ పేట మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి మొత్తం 180 జట్లు నుండి 2200 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీనియస్ గ్రామర్ హై స్కూల్ కరస్పాండెంట్ కృష్ణారెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ కల్పనా రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు నాగలక్ష్మి, గోపాల్ చారి, జ్యోతి, మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలపై పంచాయతీ కార్యదర్శులతో సమావేశం



**యాచారం, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** అన్ని గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితాలలో ఎలాంటి తప్పులు దొరలకుండా జాగ్రత్తలు వహించాలని ఎంపీడీవో రాధా రాణి సూచించారు. 2025 ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితాలపై మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాలలో చోటు చేసుకున్న పొరపాట్లపై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి అభ్యంతరాలు స్వీకరించినట్లు తెలిపారు. ఈ మేరకు వచ్చిన అభ్యంతరాల్లో ఆయా గ్రామ పంచాయతీలలో ఓటరు జాబితాలలో మృతి చెందిన ఓటర్లు, డూప్లికేట్ ఓటర్లు, ఒక వార్డులోని ఓటర్లు మరో వార్డులో నమోదు, ఇతర ఓటర్ల విషయంలో వచ్చిన అభ్యంతరాలను పంచాయతీ కార్యదర్శులతో చర్చించినట్లు చెప్పారు. ఓటరు తుది జాబితాలు ప్రకటించే లోపు పై పేర్కొన్న వివరాలన్నీ పక్కగా సవరించి నమోదు చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో తప్పిదాలకు, పొరపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ అయ్యప్ప, ఎంపీఓ శ్రీలత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# సమగ్ర ఒబెసిటీ క్లినిక్ ప్రోగ్రామ్ ప్రారంభం




### నోవో నోర్డిస్క్, అపోలో క్లినిక్స్ భాగస్వామ్యం

### అధిక బరువు, ఊబకాయం చికిత్సలో కొత్త అధ్యాయం

### అవగాహన, వైద్య రంగంలో సామర్థ్యాన్ని పెంపొందించడం లక్ష్యం

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** భారతదేశంలో సమగ్ర ఒబెసిటీ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభించేందుకు దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సలో ప్రపంచంలో అగ్రగామి నోవో నోర్డిస్క్, అపోలో క్లినిక్స్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యంతో దేశంలో పెరుగుతున్న అధిక బరువు,ఊబకాయం సమస్యను ఎదుర్కోనున్నారు.వైద్య సంరక్షణ ద్వారా ఊబకాయంతో బాధపడుతున్న వ్యక్తులను శక్తివంతం చేయడం, ప్రత్యేక ఒబెసిటీ కేర్ ప్రోగ్రామ్‌ను అభివృద్ధి చేయడం లక్ష్యం.దీని కోసం దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన కేంద్రాలలో అపోలో క్లినిక్స్, నోవో నోర్డిస్క్ సమగ్ర ఒబెసిటీ కేర్ ఫ్రేమ్‌వర్క్ ను అమలు చేయనున్నాయి. జీవనశైలి అనారోగ్య సమస్యలను ఎదుర్కోవడంలో ముందంజలో ఉన్న అపోలో క్లినిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, క్లినికల్ పాత్‌వే, డిజిటల్ పేషెంట్ సపోర్ట్ వంటి సౌకర్యాలతో సమగ్ర ఒబెసిటీ కేర్ ను అందించనుంది. ఇందులో భాగంగా రోగుల కోసం ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు కూడా చేపడతారు. వీటిలో ఎడ్యుకేషనల్ వీడియోలు,బుక్ లెట్స్, బాడీ కంపోజిషన్ అనాలిసిస్ వంటివి ఉంటాయి. అదనంగా ,క్యూఆర్-ఎనేబుల్డ్ ప్లాట్‌ఫారమ్ ద్వారా బీఎంఐ, నడుము, ఎత్తు నిష్పత్తి కొలిచే పరికరాలు అందుబాటులో ఉంటాయి. వీటి సహాయంతో రోగులు తగిన వైద్య పద్ధతులకు అనుసంధానం అవుతారు. ఈ సందర్భంగా నోవో నోర్డిస్క్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, క్లినికల్, మెడికల్, రెగ్యులేటరీ డాక్టర్ మాయా శర్మ మాట్లాడుతూ భారతదేశంలో ఊబకాయం నిరంతరం పెరుగుతోందన్నారు.దీనిని క్లినికల్ స్థాయిలో గుర్తించడం అంతగా జరగడం లేదన్నారు.ప్రాథమిక స్థాయిలో ఊబకాయాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? ఎలా గుర్తించాలి? ఎలా నిర్వహించాలి? అనే విధానాన్ని మార్చడం మా లక్ష్యమన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా ఆరోగ్య నిపుణులకు బలమైన క్లినికల్ విద్య, రోగి కేంద్రీకృత సాధనాలు, మౌలిక సదుపాయాలు అందించనున్నామని చెప్పారు. దీని ద్వారా వ్యక్తిగత వైద్యం అందించవచ్చన్నారు. అధిక బరువు, ఊబకాయంతో బాధపడుతున్న కోట్లాది మంది భారతీయుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అపోలో హెల్త్, లైఫ్‌స్టైల్ లిమిటెడ్ సీఈఓ శ్రీరామ్ అయ్యర్ మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం భారతదేశంలో ఊబకాయం, బరువు సంబంధిత క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొనేందుకు మా దీర్ఘకాలిక నిబద్ధతకు ఇది నిదర్శనమన్నారు.నెట్‌వర్క్ కలిగిన అపోలో క్లినిక్స్, ఊబకాయం నుంచి సంరక్షణలో నోవో నోర్డిస్క్ గ్లోబల్ నైపుణ్యం రోగులకు ఉపయోగపడనున్నాయని తెలిపారు. ఊబకాయంతో బాధపడుతున్న రోగులకు మరింత మెరుగైన సహాయం అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని వివరించారు. ఇది గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్, నిద్రలో శ్వాసకు అవరోధం కలగడం వంటి 230కు పైగా అనారోగ్య సమస్యలతో ముడిపడి ఉందన్నారు. అధిక బరువు, ఊబకాయం రాష్ట్రాల వారీగా తేడాలున్నాయన్నారు. ఇది 8 నుంచి 50 శాతం వరకు ఉందన్నారు. పురుషులు, మహిళలు, గ్రామీణ, పట్టణ జనాభా అనే తేడా లేదన్నారు. ఈ కార్యక్రమంలో వినూత్న చికిత్సలు, రోగులకు అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఊబకాయాన్ని కేవలం జీవనశైలి సమస్యగా కాకుండా,

తీవ్రమైన దీర్ఘకాలిక వ్యాధిగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్య నిపుణులు స్థిరమైన ఫలితాలు సాధించేందుకు అవసరమైన సాధనాలతో శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

# మేడ్చల్ జిల్లాకు 14 కొత్త గ్రంథాలయాలు

### పాఠకులకు అవసరమయ్యే పుస్తకాలన్నింటిని సమకూరుస్తాం

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి

**శామీర్ పేట్, సెప్టెంబర్ 01,(ప్రజాజ్యోతి)**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాకు 14 కొత్త గ్రంథాలయాలకు అనుమతులు రానున్నాయని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం శామీర్ పేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,..మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రస్తుతం 18 గ్రంథాలయాలు పాఠకులకు అందుబాటులో ఉన్నాయని, జనాభా ప్రాతిపదికన జిల్లాకు మరో 14 కొత్త గ్రంథాలయ శాఖల అనుమతి కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. గతంలో ఇక్కడ ఎంపీగా ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో త్వరలోనే అనుమతులు రాబోతున్నాయన్నారు. కీసర మండలంలో మధ్యంతరంగా ఆగిపోయిన గ్రంథాలయ భవనాన్ని, అలియాబాద్ దేవరయంజాల్ లో నిర్మించిన నూతన గ్రంథాలయ శాఖలను త్వరలోనే ప్రారంభించడం జరుగుతుంది అని అన్నారు. పాఠకులకు అవసరమయ్యే పుస్తకాల అన్నిటిని సమకూర్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దోసకాయల వెంకటేష్ పాల్గొన్నారు.



## ప్రముఖ కవి, జర్నలిస్టు మోటూరి నారాయణ రావుకు

# తెలుగు తేజం పురస్కారం

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షుడు, ఎస్ వీ ఫౌండేషన్ చైర్మన్ , కవి, రచయిత, సీనియర్ జర్నలిస్టు డాక్టర్ నారాయణరావు ను తెలుగు తేజం అవార్డు వరించింది. శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో వ్యవహారిక భాషా తెలుగు భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని నరసారావు పేటరోని భువన చంద్ర టౌన్ ఆడిటోరియంలో జరిగిన తెలుగు భాషా దినోత్సవ సంబరాలలో భాగంగా ప్రముఖ కవి, తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోటూరి నారాయణరావుకు తెలుగు తేజం పురస్కారాన్ని అందించారు.. తెలుగు భాష, సంస్కృతి,తెలుగు సాహిత్యం,కళల పరిరక్షణ కోసం పనిచేస్తున్న వివిధ సాహితీ సంస్థల ప్రతినిధులకు,కవులకు, సాహితీ వేత్తలకు ఈ అవార్డులను అందించారు. కళా వేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, నరసరావుపేట పేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, పింగళి వెంకయ్య మనుమడు జీవీఎస్ నరసింహులు, కళా వేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం ఆధ్వర్యంలో కవి సార్వభౌముడు శ్రీనాధుడు ముని మనుమడు కావూరి శ్రీనివాస్



చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ మోటూరి నారాయణరావు మాట్లాడుతూ.. దశాబ్దకాలంగా ఎస్ వీ ఫౌండేషన్,తెలుగు వెలుగు సాహిత్య వేదిక ద్వారా పలు సాహిత్య, సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న నేపథ్యంలో శ్రీ శ్రీ కళా వేదిక వారు తెలుగు తేజం పురస్కారం అందించటం సంతోషంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు..

ఈ కార్యక్రమంలో ప్రముఖ చమత్కార కవి కేఎల్ కామేశ్వరరావు ,కవులు మండికారి బాలాజీ, భోగెల ఉమాకవి, డబ్బీరు గోవిందరావు,బాలచందర్ సాదే,గుర్రపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సాఫ్ట్ బాల్ క్రీడాకారుని సన్మానించిన ఎమ్మెల్యే.



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి)** జాతీయ క్రీడల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా సితాఫలమండీ ప్రాంతానికి చెందిన సుప్రసిద్ధ సాఫ్ట్ బాల్ క్రీడాకారిణి చేపుర్వ ప్రవలీకను సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ సోమవారం ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రవలిక తన శక్తి సామర్థ్యంతో తెలంగాణా రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింప చేసిందని ప్రశంసించారు.భవిష్యత్తులోను అంతర్జాతీయ స్థాయి పోటీలలో రాణించాలని ఆకాంక్షించారు. తాజాగా చైనాలో జరిగిన ఆసియా కప్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో ప్రవలిక తెలంగాణ రాష్ట్రం నుండి భారత దేశ జట్టులో ప్రాతినిధ్యం పొంది తన సత్తాను చాటుకుందని అన్నారు.స్పోర్ట్స్ అధారిటీ అఫ్ తెలంగాణా నుండి నగదు పారితోషికాన్ని కూడా పొందిందని సంతోషం వ్యక్తం చేసారు.రాష్ట్రంలోని క్రీడాకారులు ప్రతిఒక్కరు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఆడపిల్లల్లో సృజనాత్మక శక్తి ఎక్కువ

**ఆదిపరాశక్తులుగా అన్ని రంగాల్లో రాణించాలి**

**నృత్యపోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి సన్మానించిన**

**మహేశ్వరం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**

**మహేశ్వరం , సెప్టెంబర్ 01,(ప్రజా జ్యోతి)** చదువు, ఆటలు- పాటలతో అన్ని రంగాల్లో ఆడపిల్లలు బాగా రాణిస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. వినాయక చవితి సందర్భంగా వాసవి కాలనీలో ఏర్పాటు చేసిన నృత్య పోటీల్లో పలువురు చిన్నారులు ప్రతిభ కనబరిచారు. ఆర్కేపురం డివిజన్లోజరిగిన కూచిపూడి, భరత నాట్యంలో ఆడిపాడిన విద్యార్థినులకు మెమోంటోలతో కేఎల్ఆం సత్కరించారు. విద్యార్థిదశలోనే వారి స్కిల్స్ ను గుర్తించి అధ్యాపక బృందం ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలకు చేరుతారని కిచ్చెన్న ఆశాభావం వ్యక్తం చేశారు.కెఎల్ ఆర్ ట్రస్ట్, లీడ్ ఇండియా సంయుక్తంగా నిర్వహించే స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలకు పదును పెడుతున్నట్లు కాంగ్రెస్ నేతలు కొనియా డారు. ప్రతీ విద్యార్థికి చదువుతోపాటు సామాజిక, కుటుంబ, ఆర్థిక విలువలు ముఖ్యమని లక్ష్మారెడ్డి సూచించారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఆర్కేపురం డివిజన్ పున్న గణేష్ నేత, చిలుక ఉపేందర్ రెడ్డి సహా పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

## విద్యా గణపతి ఆలయంలో సిఈఓ ప్రత్యేక పూజలు.



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి)** న్యూ బోయినపల్లి విద్యా గణపతి ఆలయంలో రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముంబై లాల్ బాగ్చా విఘ్నేశ్వర మండపాన్ని కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ సోమవారం సందర్శించి పూజలు చేసారు.ఈ సందర్భంగా మండపం నిర్వాహకులు,బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ సిఈఓ కు ఘన స్వాగతం పలికారు.పూజల అనంతరం సిఈఓ ను శాలువాతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అదేవిదంగా బోయిన్ పల్లి1,6వార్డు లోని టిటిడి వేదాంతి సాంస్కృతిక కళాశాల,అయ్యప్ప కాలనీ,కృష్ణారెడ్డి నగర్,సంజీవయ్య సొసైటీ గణేష్ మండపాలలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేసి,ఆయనను శాలువాతో సత్కరించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రభుకుమార్ గౌడ్,రాము గౌడ్,నాగరాజు,జంపన పవన్, మునిరాజు తదితరులు పాల్గొన్నారు.

## విజిటేబుల్ మార్కెట్ లోని గణేష్ మండపాన్ని సందర్శించిన రాగం నాగేందర్ యాదవ్

**మార్కెట్ డెవలప్మెంట్ పనులు త్వరలోనే ప్రారంభిస్తాం కార్పొరేటర్**

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ మండపాలను సందర్శించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా వెజిటేబుల్ మార్కెట్ లోని గణేష్ మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మార్కెట్ డెవలప్మెంట్ పనులు త్వరలో ప్రారంభమవుతాయని హామీ ఇచ్చారు. ఇటీవలే జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి మార్కెట్ పర్యటనలో భాగంగా



సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో చర్చించి పనులను ప్రారంభించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, కే. రాంచందర్, లక్ష్మినారాయణ గౌడ్,నారాయణ, కర్ణాకర్ గౌడ్, లక్ష్మా రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపి యాదవ్, మార్కెట్ సభ్యులు శ్రీనివాస్, ఖాజా పాషా, పాండు, మొయిస్ మరియు హరి స్థానిక వాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారిపై గుంతలు పూడ్చిన మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి



**చేవెళ్ల సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పామేన వార్డులో ఆమిన గేటు నుండి ఆమెన గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతల మయమైంది. వాహనదారులు ఆ రోడ్డుపై వెళ్లాలంటే ప్రాణాన్ని అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. గుంతల రోడ్డులో ప్రయాణం ఇబ్బందికరంగా మారింది. ప్రజల పాట్లను గమనించిన పామెన గ్రామ మాజీ సర్పంచ్ ధవల్ గారి గోపాల్ రెడ్డి తన సొంత ఖర్చులతో రోడ్డుపై గుంతలను మట్టితో మున్సిపాలిటీ సిబ్బందితో పూడ్చి తాత్కాలిక మరమ్మత్తులను చేశారు. రోడ్డుపై గుంతలు పూడ్చిన గోపాల్ రెడ్డిని పలువురు అభినందించారు. రోడ్డుపై గుంతలను పూడ్చాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న అధికారులు పట్టించుకోలేదని గ్రామస్తులు మండిపడ్డారు. ఇకనైనా సంబంధిత అధికారులు మేల్కొని శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరారు.

# భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేంద్ర రెడ్డి




**మహేశ్వరం, సెప్టెంబర్ 01,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట మున్సిపల్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో కుర్మ సంఘం సహా వివిధ సంఘాల ఆధ్వర్యంలో గణేశ్ పూజలు అన్నదాన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయని ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కాంటెస్టెడ్ ఎమ్మెల్యే టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేంద్ర రెడ్డి, వంగటి మధు, ఏ. శ్రీనివాస్, రాజేష్ ఠాకూర్ హాజరయ్యారు.కుర్మ సంఘం: తరఫున ఎక్క వెంకటేష్, ఎక్క సత్యనారాయణ, ఎక్క మల్లేశ్, కుంద కొమరయ్యలు పాల్గొనగా, హనుమాన్ యువత సంఘం తరఫున అఖిల్, చింటూ, భాను, క్రాంతి, చిన్నూ, మనీష్ సేవలందించారు.శివ గణేశ్ యువత సంఘం: తరఫున గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, వినయ్ రెడ్డి, సమర్స్వామి రెడ్డి, ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు.శ్రీరామ్ యువత సంఘం నుండి శ్రీరామ్, సుదర్శన్, కిరణ్, యాదగిరి, నరేష్‌లు చురుకుగా పాల్గొనగా, హరిజన యువజన సంఘం తరఫున జె. మహేశ్, సుదర్శన్, జె. భరత్, జె. నిరంజన్, జె. మధు, జె. శివ సేవలందించారు.రామ్ సీత అసోసియేషన్ నుండి రాజేష్, సాయి, అంకిత్, రాహుల్ పాల్గొన్నారు. బాల గణేశ్ యువత సంఘం తరఫున క్రాంతికుమార్, నవీన్‌కుమార్, తేజ, లోకేశ్, సంతోష్ పూజలు నిర్వహించారు.డప్పుల మేళం, జానపద కళారూపాలు, భక్తుల ఉత్సాహంతో ఈ వేడుకలు వైభవంగా సాగాయి. పెద్ద ఎత్తున భక్తులు హాజరై గణేశ్ పూజలను నిర్వహించారు.

# 99 జీవోను వెంటనే రద్దు చేయాలి

## ఎస్సీలలోని అత్యంత వెనుకబడిన 58 కులాలకు న్యాయం చేయాలి

## రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్

## గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్



**మహేశ్వరం, సెప్టెంబర్ 01,(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితులలోని 58 కులాలను రాజకీయంగా ఆర్థికంగా విద్యాపరంగా అనగతక్కువడానికి తీసుకువచ్చిన 99 జీవోను వెంటనే రద్దు చేయాలని ఎస్సీలలోని అత్యంత వెనుకబడిన 58 కులాలకు న్యాయం చేయాలని అత్యంత వెనుకబడిన 26 కులాలకు ఐదు పర్సెంట్ మాత్రమే ఇచ్చి విద్య ఉద్యోగాలలో 22 వ రోస్టర్ పాయింట్గా పూర్తిగా అన్యాయం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్ గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్ (బాలన్న ), తెలంగాణ యువజన సంఘాల జేఏసీ అధ్యక్షులు డాక్టర్ వీరస్వామి, తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ అధ్యక్షులు మాదాసు రాహుల్ రావు, ఉస్మానియా యూనివర్సిటీ "హంస "అధ్యక్షులు నామ సైదులు ఇలా ప్రతినిధి బృందం తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ తెలంగాణ శాసనమండలిలో ప్రతిపక్ష నాయకులు సిరికొండ మధుసూదనా చారి,శాసనమండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్ ను స్వయంగా కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా సుప్రీంకోర్టు గైడ్ ట్రైన్స్ పాటించకుండా ఏంపరికల్ డాటా చేపట్టకుండా ఎస్సీ వర్గీకరణను అశాస్త్రీయంగా చేయడం వల్ల 58 కులాల విద్యార్థులు నిరుద్యోగులు ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ జటిలమైన సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వచ్చి ఎస్సీలలోని 58 కులాలకు న్యాయం చే ఎస్సీలలో గ్రూప్ త్రీ లో ఉన్న 26 ఉప కులాలకు రోస్టర్ పాయింట్ 20 లోపల రెండు రోస్టర్ పాయింట్ లు ఇవ్వాలని అప్పుడే అని కులల కు న్యాయం జరుగుతుందని శాసనమండలి చైర్మన్ డిప్యూటీ చైర్మన్ శాసనమండలిలో ప్రతిపక్ష నాయకులకు జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా జేఎన్టీయూ శాతవాహన యూనివర్సిటీ మాల విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.






# సీనియర్ సిటిజన్ సంక్షేమ భవనం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

## కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు నిర్వహించిన సమావేశ కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ సంఘం భవనం అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సీనియర్ సిటిజన్ భవనముకు నూతన లిఫ్ట్ ఏర్పాటు చేయాలని, పెయింటింగ్స్ వేయించాలని సభ్యులు కార్పొరేటర్ గారిని కోరడం జరిగింది. స్పందించిన కార్పొరేటర్ త్వరలోనే సంక్షేమ సంఘం భవనం అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మరియు ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని సీనియర్ సిటిజన్ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అధ్యక్షులు బసవయ్య, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సాంబశివరావు, కాలనీ మాజీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కూర్మారావు,కాలనీ సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీరామచంద్ర మిషన్ యోగ డాక్టర్. శివప్రసాద్, సీనియర్ సిటిజన్ ఫోరం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి నరసరాజు, ట్రెజరర్ శివాజీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మూర్తి, జాయింట్ సెక్రెటరీ ధనుంజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు దామోదర్ రెడ్డి, సత్యనారాయణ, నరసింహారెడ్డి, కృష్ణ, చంద్రశేఖర్, మరియు కాలనీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, గోపాల్, శ్రీధర్, సుధీర్ మరియు తదితరులు పాల్గొన్నారు

# టీచర్ల డిప్యూటేషన్ రద్దు చేయాలని

# కలెక్టర్‌కు వినతి

**ప్రజావాణిలో వినతి అందజేసిన పలువురు గ్రామస్తులు**

**డిప్యూటేషన్ పై వెళ్ళితే విద్యాభ్యాసం కుంటుపడుతుంది**

**విద్యార్థులకు న్యాయం జరిగేలా హామీ ఇచ్చిన కలెక్టర్**



**యాచారం, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** విద్యార్థుల విద్యాభ్యాసానికి అవరోధమైన డిప్యూటేషన్ రద్దు చేయాలని కోరుతూ కలెక్టర్ కు వినతి అందజేశారు. మేడిపల్లి జడ్పీ హై స్కూల్లో విధులు నిర్వర్తిస్తున్న టీచర్లు డిప్యూటేషన్ పై ఇతర పాఠశాలలకు వెళ్తున్నారని విద్యార్థుల ఇబ్బందుల దృష్ట్యా డిప్యూటేషన్ రద్దు చేయాలని కోరుతూ మేడిపల్లికి చెందిన పలువురు గ్రామస్తులు సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ నారాయణరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. టీచర్లు డిప్యూటేషన్ పై వెళ్లడంతో విద్యార్థుల విద్యాభ్యాసం కుంటుపడుతుందని విన్నవించారు. విద్యా సంవత్సరం మధ్యలో టీచర్లు డిప్యూటేషన్ పై వెళితే విద్యార్థుల చదువులకు అంతరాయం కలుగుతుందని ఓవైపు ప్రభుత్వ బడుల్లోనే మెరుగైన విద్య లభిస్తుందని చెబుతున్న టీచర్లను డిప్యూటేషన్ పై వెళ్ళితే మెరుగైన విద్యను ఎలా అభ్యసిస్తారని పలువురు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి పాఠశాలలో పునర్నిర్మాణ పనులు, విద్యార్థుల సౌకర్యార్థమై అమెజాన్ కంపెనీ సహకారంతో వసతుల కల్పన, పూర్వ విద్యార్థులు చేసిన అభివృద్ధిని కలెక్టర్కు తెలిపారు. పాఠశాల అభివృద్ధికై ఇవన్నీ జరుగుతున్నా టీచర్లు డిప్యూటేషన్ పై వెళ్లడం విద్యార్థుల భవిష్యత్తును విస్మరించడమే అన్నారు. ఈ విషయమై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని విద్యార్థులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. మాజీ సర్పంచ్ బోడ కృష్ణ, పొద్దుటూరు రవీందర్ గుప్తా తదితరులు వినతి అందజేసిన వారిలో ఉన్నారు.

## ఉత్తమ గ్రామపంచాయతీని సందర్శించిన యూపీ ప్రజాప్రతినిధులు

**అభివృద్ధి పనుల వివరాలు వెల్లడించిన స్థానిక అధికారులు**

**పరిపాలనలో, పర్యవేక్షణలో మెరుగైన చర్యలు భేష్**

**యూపీ ప్రజాప్రతినిధుల, అధికారుల ప్రశంసలు**







**యాచారం, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** ఇటీవల మాల్ గ్రామపంచాయతీకి ఆత్మనిర్భర్ లో బాగంగా ఉత్తమ అవార్డు లభించడంతో ఉత్తర ప్రదేశ్ కు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు సోమవారం ఎంపీడీవో రాధారాణి ఆధ్వర్యంలో మాల్ గ్రామపంచాయతీని సందర్శించారు. సందర్శనలో భాగంగా ఏఏ అంశాల నిర్వహణలో ఉత్తమ అవార్డు లభించిందో సందర్శకులు ఎంపీడీవో, ఇతర అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ పరిపాలన, పన్నుల వసూళ్లు, పశువుల సంత నిర్వహణ, గ్రామపంచాయతీ రికార్డులు, మొక్కల పెంపకం, ప్రజారోగ్యంపై శ్రద్ధ వహించడం, మురికి వ్యర్థాలను డంపింగ్ చేయడం, మెరుగైన పారిశుధ్య నిర్వహణ ఇతర అభివృద్ధి పనుల నిర్వహణకు గాను అవార్డు లభించినట్లు చెప్పారు. అనంతరం పశువుల సంత, పల్లె ప్రకృతి వనం సందర్శించారు. పరిపాలనలో, పర్యవేక్షణలో మెరుగైన చర్యలు తీసుకుంటున్న విధానం బాగుందని సందర్శకులు ప్రశంసించారు. కార్యక్రమంలో యూపీ ప్రజా ప్రతినిధులు, టిఎస్ ఐపిఏఆర్డి అధికారులు అనిల్ కుమార్, సిడిపిఏ స్మిత , డిఎల్పిఓ, ఎంపీడీవో, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో ఉన్న పోలీసులపై దాడికి పాల్పడ్డ వారికి రిమాండ్ విధింపు







**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)** విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడికి పాల్పడ్డ నిందితులను రిమాండ్ కు తరలించిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవి తెలిపిన వివరాల ప్రకారం సోమవారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో నిబంధనలకు విరుద్ధంగా చింతలకుంట వద్ద టిఫిన్ సెంటర్ ఓపెన్ చేసి ఉండడాన్ని డ్యూటీలో ఉన్న బ్లూ కోల్ట్స్ సిబ్బంది కానిస్టేబుల్ ఆర్. లింగం, హోంగార్డు ఎం. యాదయ్య గమనించారు. అక్కడకు వెళ్లి ఈ టైం లో టిఫిన్ సెంటర్ ఓపెన్ చేయడం సరి కాదని టిఫిన్ సెంటర్ యజమానికి చెబుతుండగా అదే సమయంలో టిఫిన్ చేయడానికి వచ్చిన బోడుపల్ కు చెందిన రాపోలు రాకేష్, గుండవెల్లి ప్రసాద్ అనే ఇద్దరు వ్యక్తులు పోలీస్ సిబ్బందిపై భౌతిక దాడికి పాల్పడడమే కాకుండా, వ్రాయలేని భాషలో నానా బూతులు తిడుతూ వారి విధులకు ఆటంకం కలిగించారు. వీరితో పాటుగా చింతలకుంట జహంగీర్ నగర్ కాలనీ చెందిన టిఫిన్ సెంటర్ యజమాని వనం పవన్ ను వనస్థలిపురం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై రవి మాట్లాడుతూ టిఫిన్ సెంటర్ నిర్వాహకులు నిర్ణీత వ్యవధిలోపు మాత్రమే తమ వ్యాపారాలు కొనసాగించుకోవాలని,

లేనియెడల చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.